## ధరణి.. రైతులకు కేసీఆర్ ఇచ్చిన ధైర్యం..



శాయంపేట, నవంబర్ 25 : ధరణి పోర్టల్‌ను రైతులకు కేసీఆర్ ఇచ్చిన ధైర్యం. కాంగ్రెస్ వస్తే తీసేస్తామని చెప్పడం కరెక్ట్ కాదు. భూములన్ని ఎటు పోతయే తెల్వదు. ధరణితోనె అంతా స్ట్రైట్ అయింది. మా పేరుపైనే భూములున్నయ్. ఆధైర్యం ధరణితోనె ఉండటంతో దిగులు లేకుండా ఉంటున్నం. గతంలో ఎన్ని సార్లు భూ సమస్యలతో తిరిగిన ఎవరు పట్టించుకోలె. అయినా కాంగ్రెస్ రాదు. మళ్ళీ కేసీఆర్ సర్కారు వస్తుంది. ధరణి ఎక్కడికి పోదు. కాంగ్రెసోళ్లు చెప్పేది రైతులు నమ్మరు. ప్రజలంతా కూడా మంచిచేసే కేసీఆర్ వైపే ఉన్నరు. మళ్ళీ ఏరికోరి కాంగ్రెస్‌ను గెలిసిస్తే అంతా చీకటే అవుతుంది. మంచి చేసిన కేసీఆర్‌కే మద్దతుగా ఉంటున్నం.

**- నాగెల్లి సురేశ్, రేతు, పెద్దకోడెపాక, శాయంపేట.**

## కాంగ్రెస్ వస్తే పదేళ్లు వెనక్కి..



శాయంపేట, నవంబర్ 25 : కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటే మాకు కావాలి. వ్యవసాయంపై కేసీఆర్‌కు ఎంతో శ్రద్ధ ఉంది. అందుకే రైతులకు ఫుల్ కరెంట్ ఇస్తున్నడు. కాంగ్రెస్ వస్తే మళ్లీ రైతులు పదేళ్లు వెనెక్కి వెళ్లినట్టే అయితది. రైతులు రాత్రి పొలాలకు వెళ్లి పురుగుపూషితో ప్రాణాలు కోల్పోయిండ్లు. కేసీఆర్ ప్రభుత్వంల 24 గంటల కరెంట్ వత్తాంది. రాత్రి పోవుడే లేదు. రైతులంతా సంతోషంగున్నరు. కాళేశ్వరం ప్రాజెక్టుతో భూగర్భజలాలను పెంచిండు. కరెంటు మూడు గంటలే ఇస్తే మళ్ళీ రాత్రుల్లు పోయి ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందె. ఆ పరిస్థితి రావద్దంటే కేసీఆర్ రావాలి. రైతులంతా కోరుతున్నది ఇదే.

**- చిట్టి రమేశ్, రైతు, శాయంపేట.**






కృష్ణకాలనీ : 6వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



భూపాలపల్లి రూరల్ : సుభాష్‌కాలనీలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు



రేగొండ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కృష్ణకాలనీ : 5వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే

- అసత్య ఆరోపణలు చేస్తే జైలుకే..
- కాంగ్రెస్ నేతపై పరువునష్టం దావా వేశా
- మరోసారి భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- కాంగ్రెస్, బీజేపీలకు ప్రజాదరణ లేదు
- వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, నవంబర్ 25 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే చిమ్మ చీకట్లే మిగులుతాయని బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని కొప్పుల, వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల్లో వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి పర్యటించారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ జడ్పీ చైర్‌పర్సన్‌గా గండ్ర జ్యోతిని గెలిపించారని, ఇద్దరం కలిసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం పనిచేస్తున్నామన్నారు. తనపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ నేత స్వభావం, స్థితిగతులు ఏందో ప్రజలకు తెలుసన్నారు. మంచి చేసే తనపై కాంగ్రెస్ నేత పదే పదే అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, ఓర్పు నశించి రూ. 2 కోట్లకు పరువు నష్టం దావా వేశానని, జైలుకు పోవడం ఖాయమన్నారు. మరోసారి తన గెలుపు నల్లేరుమీద నడకేనన్నారు. దవాఖానల్లో ఏజెంట్లను పెట్టుకుని తానేదో సేవ చేస్తున్నట్టు ఆ నాయకుడు నాటకాలాడుతున్నాడని మండిపడ్డారు. జీఎంఆర్ ట్రస్టుతో ఎంతో మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చి ఉపాధి కల్పించామన్నారు. వేంకటేశ్వరస్వామి గుడి కట్టిస్తే దోచుకున్నరు అని ఆరోపణలు చేస్తున్నాడని, భగవంతుడు, ప్రజల ఆశీర్వాదం తమపై ఉందన్నారు. వేంకటేశ్వరస్వామిపై అసత్య ప్రచారం చేస్తే అతడికి పెద్ద శాపమే తగులుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని, ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా చేపడతామన్నారు. కొప్పుల నుంచి పరకాల మూలతాళ్ల వరకు రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందన్నారు. గంగిరేణిగూడెం నుంచి కొప్పుల వరకు రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. అర్హులైన వారికి అవసరమైన పథకాలు ఇప్పిస్తానని, తనను భారీ మెజార్టీతో గెలిపించాని గండ్ర కోరారు.



బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

### కాంగ్రెస్, బీజేపీలకు ప్రజాదరణ లేదు

**- జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి**

రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం ప్రజాదరణ లేదని, ఆ పార్టీల సభలకు జనం లేక ఖాళీ కుర్చీలే ఉండటం నిదర్శనమని వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, అధికారంలోకి వస్తే సీఎంల కోసం కొట్లాట జరగడం ఖాయమన్నారు. దీంతో అభివృద్ధి, సంక్షేమం ఆగిపోతుందన్నారు. కేసీఆర్‌తోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎంతసేపు అబద్దాలతో మభ్యపెడుతున్న నేతలకు బుద్ధి చెప్పాలన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలన్నారు. ఐదేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటున్నామని మరోసారి గండ్ర వెంకటరమణారెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలన్నారు. కొప్పులతో పాటు పలు గ్రామాల్లో యువకులు, వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే గండ్ర, జడ్పీ చైర్‌పర్సన్ వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టిలతాలక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, పార్టీ మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు గోలి మాధురీమహేందర్‌రెడ్డి, భూక్యా రమేశ్, పోతు సుమలత, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీటీసీలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణు, మాచర్ల మంగమ్మ, అజ్మీరా ఉమారఘుసింగ్, వంగాల నారాయణరెడ్డి, సుమన్, మధుసూదన్, రవీందర్, భాస్కర్, రవీందర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర గెలుపే ధ్యేయంగా..

- ఊరూరా బీఆర్ఎస్ ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ..
- కారు గుర్తుకు ఓటేయాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 25 : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 11, 14 వార్డుల్లోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, జంగేడులో స్థానిక కౌన్సిలర్లు బానోత్ రజితాజుమ్ములాల్, ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, 3, 4, 18, 19, 30, 20, 21, 24, 25, 26 వార్డుల్లోని సీఆర్‌నగర్, రాజీవ్‌నగర్‌కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీనగర్, రెడ్డికాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, టీ-2 క్వార్టర్స్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, రాష్ట్ర నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డి, కౌన్సిలర్లు ఆకుదారి మమతారాయమల్లు, పిల్లలమర్రి శారదానారాయణ, నాగుల శిరీషాదేవేందర్‌రెడ్డి, జక్కం రవి కుమార్, మాడ కమలాలక్ష్మారెడ్డి, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికాశ్రీనివాస్, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. 5,6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6 వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికాశ్రీనివాస్, 7వ వార్డు సీ-2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో వార్డు ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి కారు గుర్తుకు ఓటువేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

పట్టణంలో..

భూపాలపల్లి రూరల్ : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా మున్సిపాలిటీలోని 9,10, 16, 17, 22, 29వ వార్డుల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, 29వ వార్డు ఇన్‌చార్జి అల్లూరి కుమార్, 22వ వార్డు అధ్యక్షుడు కట్కోజుల రాజు, పందిల్ల రమేశ్, బుర్ర సదానందం, గోగుల శ్రీనివాస్ రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేగొండ, గోరికొత్తపల్లిలో..

రేగొండ : రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లోని బాగిర్థిపేట, రాయపల్లె, దమ్మన్నపేట, కనిపర్తి, గూడెపల్లె, గోరికొత్తపల్లి, గాంధీనగర్, చిన్నకోడెపాక, చెన్నాపురంలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుతూ పార్టీ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, మటిక సంతోష్, రేగొండ టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో మోడెం ఉమేశ్‌గౌడ్, కుందూరు విద్యాసాగర్‌రెడ్డి, నడిపెల్లి విజ్జన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : భూపాలపల్లి అభ్యర్థి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కొత్తపేటలో జడ్పీటీసీ గొర్రె సాగర్ శనివారం ప్రచారంచేశారు. అలాగే కొత్తపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్, బాషవేన భిక్షపతి, చిగురు రవి బీఆర్ఎస్‌లో చేరగా, జడ్పీటీసీ కండువా కప్పి ఆహ్వానించారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండలంలోని గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఈవీఎంలో ఎలా ఓటు వేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జోరుక సదయ్య, యారసుజాత, కొడారి రమేశ్, బల్గూరి తిరుపతిరావు, మోటె ధర్మారావు, చదువు అన్నారెడ్డి, కొనుకటి అరవింద్, పెంతల రాజేందర్‌రెడ్డి, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, దానవేన రాములు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : మోడల్ ఈవీఎంతో జడ్పీటీసీ ప్రచారం



మొగుళ్లపల్లి : ప్రచారం చేస్తున్న సర్పంచ్, తదితరులు